మైనార్టీ సోదరులకు చింతా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఎర్రోళ్ల శ్రీనివాస్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముకేం, అక్కేం, మాణిక్యం , నరహరి రెడ్డి, కొండల్ రెడ్డి , కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, పీ నర్సింలు, నాగరాజ్ గౌడ్ , కౌన్సిలర్‌లు విష్ణు, అశ్విన్, శ్రీకాంత్, జీవి శ్రీనివాస్, మసూద్, వాజెత్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

గజ్వేల్ పోలీస్ స్టేషన్లో కేటీఆర్ పై ఫిర్యాదు

నవతెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని గజ్వేల్ బిజెపి మండల నాయకులు బండారు మహేష్ అన్నారు. గురువారం హిందూ మనోభావాలు దెబ్బతినేలా కేటీఆర్ మాట్లాడినందుకు వారు ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేయాలని ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గజ్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ సురేష్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, పెండ్యాల శ్రీనివాస్, లింగం, సంతోష్, అరవిందు, జూపల్లి సాయికిరణ్, నరేష్, రామస్వామి, లక్ష్మారెడ్డి, రాజు, ప్రసాద్, స్వామి, రవి, సంతోష్, కష్ణ బాబు తదితరులున్నారు.

పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన నేత సునీత్ చోప్రా

- వ్యకాస జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ-చేర్యాల



పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన నేత సునీత్ చోప్రా అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. చోప్రా రెండవ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, పేద ప్రజల అభివృద్ధి కోసం కష్టాల నుంచి విముక్తి చేయడానికి పోరాడిన మహానేత, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సహాయ కార్యదర్శి సునీత్ చోప్రా అని అన్నారు.స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తితో దేశభక్తియుత పోరాటాలు నిర్మించి వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికి అన్నం పెడుతున్న గ్రామీణ పేదలను,వ్యవసాయ కూలీలను స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు పాలకులు విస్మరించారని, ఫలితంగా కటిక పేదరికంలో మగ్గుతూ కనీస కూలి కూడా నోచుకోకుండా అలమటిస్తున్న పేదల విముక్తి కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించిన గొప్ప నాయకుడు సునిత్ చోప్రా అన్నారు. సునీల్ చోప్రా ఆశయాల కనుగుణంగా వ్యవసాయ కార్మికుల సమస్యలపై రానున్న రోజుల్లో బలమైన పోరాటాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, సందబోయిన ఎల్లయ్య, నాయకులు గొర్రె శ్రీనివాస్, మల్కనీ ఎల్లయ్య, దర్శనం రమేష్, రాళ్ల బండి చందు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన, ఐకెపి సీసీ శారద

నవతెలంగాణ-కల్హేర్



యాసంగిలో రైతులు పండించిన వరి పంట మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని ఐకెపి సిసి శారద వివో లీడర్ ప్రేమల అన్నారు. వారు గురువారం కల్హేర్ మండలంలోని మీరాన్‌పేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యాసంగి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో వరి పంటను సాగుచేసిన రైతులు కోతలు పూర్తి చేసుకున్న రైతులు గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యాన్ని విక్రయించవచ్చన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203 రూపాయలు కామన్ గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయలుగా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఐకెపి సిఏ షేర్ అల్లి, మాజీ వార్డు మెంబర్ ఎస్పాల్, రైతులు కుమ్మరి విట్టలు, బలరాం, కాంగ్రెస్ యువ నాయకులు అబ్రహం, పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలి



- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో ఎంఐటీ ప్రొఫెసర్ నీలిమ


నవతెలంగాణ - పటాన్ చెరు

ఇంజినీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలని, సంక్లిష్ట వ్యవస్థల్లోని వివిధ కారకాలు, పరస్పర చర్యలకు సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయాలని మణిపాల్, ఎంఐటీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలియా బయ్యావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేథ యుగంలో అంతర్ విభాగ పరిశోధన, హెచ్ పీసీ ' అనే అంశంపై గురువారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. కృత్రిమ మేథ యుగంలో సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడంలో, ఆవిష్కరణలను నడపడంలో అంతర్ విభాగ సహకారం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ నీలిమ నొక్కి చెప్పారు. సమాజ అవసరాలు, వృద్ధి పథాన్ని సంగ్రహించడం, అధిక పనితీరు గల కంప్యూటింగ్, నైతిక పరిగణనలు, సంఘంతో మమేకమవడం వంటి వాటిని ఆమె వివరించారు. తమ బంగారు భవిష్యత్తు కోసం కృత్రిమ మేథ పనిభారం కోసం ప్రత్యేక హార్డ్ వేర్ నిర్మాణాలను అభివృద్ధి చేయడంపై ఈసీఈ విద్యార్థులు దృష్టి సారించాలని డాక్టర్ నీలిమ సూచించారు. పనితీరు, శక్తి సామర్థ్యాలను మెరుగుపరచడానికి టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు, న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు, స్పైకింగ్ న్యూరల్ నెట్ వర్క్స్ ల వంటి కృత్రిమ మేథ వేగం పెంచడం కోసం నూతన డిజైన్ లను అన్వేషించాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి నీలిమను సత్కరించగా, ఈఈసీఈ విభాగాధిపతి. ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతించారు. ప్రొఫెసర్ పి. త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ

- ఇద్దరు మృతి, ఒకరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-కల్హేర్



పెళ్లి పనులు ముగించుకొని తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళుతుండగా ట్రాక్టరు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. కల్హేర్ ఎస్సై వెంకటేశం కథనం ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.



కృష్ణాపూర్ గ్రామానికి చెందిన కాటిపాపల సాయిలు వడ్డెర కల్హేర్ గ్రామానికి సాయిలు, బిచ్చం సాయిలు ముగ్గురు పెళ్లి పనుల నిమిత్తం కల్హేర్ గ్రామానికి వెళ్లి పనులు ముగించుకొని గురువారం రాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. ముగ్గురు ద్విచక్ర వాహనంపై వారి స్వగ్రామమైన కృష్ణాపూర్ గ్రామానికి వస్తుండగా ఇంద్రానగర్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొని కింద పడి తీవ్రంగా గాయాలై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. కల్హేర్ గ్రామానికి చెందిన బిచ్చం సాయిలు తీవ్రంగా పడ్డారని ఎస్సై వెంకటేశం తెలిపారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాలను నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కొరకు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎస్బీ కంపెనీ పేలుడుపై సమగ్ర విచారణ



- మృతి చెందిన కార్మిక కుటుంబాలకు కోటి నష్టపరిహారం ఇవ్వాలి.
- గాయపడిన కార్మికులకు కార్పొరేట్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు. సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్లేశం
- ఎస్‌బి పరిశ్రమను సందర్శించిన సీపీఐ(ఎం) బృందం,
- గాయపడిన కార్మికులను ఎంఎన్ఆర్ హాస్పిటల్ పరామర్శ

నవతెలంగాణ-సంగారెడ్డి

హత్నూర మండలం చందాపూర్ గ్రామ పరిధిలో గల ఎస్‌బి ఆర్గానిక్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ఏడుగురు చనిపోయి అనేక మంది తీవ్ర గాయాలపాలైన ఘటనపై ఎమ్మెన్నార్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికులను సీపీఐ (ఎం) జిల్లా బృందం పరామర్శించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, అతిమేల మాణిక్ కె రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరిలు పరిశ్రమను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.జయరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్లేశంలు మాట్లాడుతూ పరిశ్రమలో ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని 7 మందిని పొట్టన పెట్టుకున్నదన్నారు. యాజమాన్యంపై హత్య నేరం కింద క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన ఉద్యోగ కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడిన కార్మికులకు 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేయించాలని కోరారు. ప్రమాదానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. రియాక్టర్ పేలి పరిశ్రమ పూర్తిగా ధ్వంసం అయిందని ఆ శిథిలాల కింద ఇంకా ఏమైనా శవాలు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. శిథిలాలను వెంటనే తొలగించాలన్నారు. కాలం చెల్లిన రియాక్టర్లు, అనుభవం లేని కార్మికులు ఉద్యోగులతో పరిశ్రమ నడపడంతో ప్రమాదానికి కారణమయ్యారన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. యాజమాన్యాలకు తొత్తులుగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్ డిపార్ట్మెంట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కార్మికుల ప్రాణాలు అంటే లెక్క లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగి అనేక మంది ప్రాణాలు పోయి గాయాలపాలైనా పరిశ్రమ యాజమాన్యం రాకపోవడం దారుణమని, దీన్నిబట్టి కార్మికులు ఉద్యోగుల పట్ల ఏ రకమైన వైఖరి ఉందో అర్థమవుతుందన్నారు. ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ సిపిఎం, సిఐటియు అండగా ఉంటుందన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు విద్యాసాగర్, శేఖర్, రామాంజనేయులు, సిఐటియు నాయకులు చంద్రారెడ్డి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



- ప్రమాదంపై విచారణ జరిపేందుకు డీఎస్పీ నియామకం
- ఆరుగురి మృతి...17 మందికి గాయాలంటూ స్పష్టీకరణ
- నివేదిక ఆధారంగా తగిన చర్యలు: మల్టీజోన్ ఐజీ సుధీర్‌బాబు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్బీ అర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో బుధవారం సంభవించిన భారీ పేలుళ్లపై సమగ్ర విచారణ జరపాలంటూ విపక్షాలు పట్టుపట్టిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించింది. ఎస్బీ కంపెనీలో జరిగిన భారీ పేలుళ్లు, ప్రమాదంపై జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ నేతృత్వంలో విచారణ జరిపేందుకు పటాన్‌చెరు డీఎస్పీ రవిందర్‌రెడ్డిని నియమించినట్లు మల్టీజోన్ ఐజీ సుధీర్‌బాబు తెలిపారు. గురువారం ఎస్పీ రూపేష్‌తో పాటు డీఎస్పీ ఇతర పోలీస్ అధికారులతో కలిసి ఆయన ఎస్బీ ఆర్గానిక్ ఫ్యాక్టరీని సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును తెల్సుకున్నారు. ప్రమాదంలో సంభవించిన పేలుడుకు గల కారాణాలను ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్బీ ఫ్యాక్టరీలో జరిగిన ఘోర పేలుడు ప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుగుతుందన్నారు. ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలిన ఘటనకు గల కారణాలను పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని పేర్కొన్నారు. కంపెనీలో జరిగింది అగ్నిప్రమాదం అని ముందుగా బావించామన్నారు. కానీ..! అక్కడ నైట్రేట్ కెమికల్ తయారీలో భాగంగా ఈ పేలుడు సంభవించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. పక్కనే పెద్ద స్థాయిలో ఇనుప వస్తువులు ఉండడంతో ప్రమాదం ఇంత పెద్ద స్థాయిలో జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో ప్రత్యేకంగా ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, స్పెషల్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా డీఎస్పీ రవిందర్‌రెడ్డిని నియమించినట్లు తెలిపారు. ఎక్కడ కూడా రాజీ పడకుండా దర్యాప్తు చేపడుతున్నామన్నారు. సమగ్ర విచారణ తర్వాత వచ్చిన నివేదిక ఆధారంగా తగు చర్యలు పాటించాలనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎస్బీ ఆర్గానిక్ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుళ్లల్లో ఇప్పటి వరకు ఆరుగురు మరణించారని, 17 మందికి గాయాలై వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఎస్బీ కంపెనీలో జరిగిన దుర్ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పేలుడు ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తులో తాను సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానని ఐజీ పేర్కొన్నారు.



- మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- మాజీ మంత్రి హరీష్ రావు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా చందాపూర్‌లోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకోవడంలో ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం ఘోరంగా విఫలం అయిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం ఎమ్మెన్నార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకోవడంలో ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం ఘోరంగా విఫలం అయిందని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లాలో తరచూ రియాక్టర్లు పేలినా ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు ఏడాదికొకసారి రియాక్టర్లను తనిఖీ చేయకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. క్షతగాత్రులు ఏఏ ఆస్పత్రుల్లో ఉన్నారో స్పష్టత లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎంతమంది చనిపోయారో, ఎంతమంది గాయపడ్డారో కూడా స్పష్టత లేదన్నారు. బాధితుల బాగోగులు ఎవరు చూస్తున్నారో కూడా తెలియడం లేదన్నారు. మంత్రులొచ్చి లాంఛనంగా పరామర్శించడం కాదు, చిత్తశుద్ధితో ఆదుకోవాలన్నారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు 50 లక్షల నష్టపరిహారం, గాయపడిన వారికి 25 లక్షలు పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చులను ప్రభుత్వం, కంపెనీ భరించాలన్నారు. మృతదేహాలను స్వగ్రామానికి పంపడానికి అంబులెన్సులు సమకూర్చి సాయం చేయాలన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్మికుల కుటుంబ సభ్యులపై దురుసుగా ప్రవర్తించడం, పోలీసులు లాఠీ చార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా, రియాక్టర్లు పేలకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బీ ఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి, డిసిసిబి ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఉన్నారు.

సీఎంఆర్‌ను త్వరిత గతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ఎంఎస్ విజయ లక్ష్మి పారా బాయిల్డ్ రైస్‌మిల్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఖరీఫ్ 2023-24 ధాన్యం వెను వెంటనే అప్పగించుట ధాన్యంను త్వరగా బియ్యం చేసి వెంటనే అప్పగించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైస్ మిల్లర్లను ఆదేశించారు. మండలంలోని ఇంద్రేశం శివారులో గల ఎంఎస్ విజయ లక్ష్మి పారా బాయిల్డ్ రైస్ మిల్‌ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్ - 2023-24 లో విజయ లక్ష్మి పారా బాయిల్డ్ రైస్ మిల్‌కు అప్పగించిన 1,76,750 టన్నుల ధాన్యానికి 1,18,600 టన్నులు బియ్యం పెట్టవలసివుందని అందుకుగాను ఇప్పటివరకు 13,746 టన్నులు బియ్యం అందించారన్నారు. మిగిలిన బియ్యాన్ని త్వరిత గతిన అందించాలన్నారు. బియ్యం అప్పగింతలు పెండింగ్ ఉన్న మిల్లర్లు త్వరగా డెలివరి పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న మిల్లర్ల పై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. బియ్యం డెలివరిలో జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు. ప్రభుత్వం నుంచి తెచ్చిన ధాన్యాన్ని ఎంత భద్రతగా స్టోరేజ్ చేశారు, కూలీల కొరత వుందా అని అడిగితెలుసుకున్నారు. రైస్ మిల్లును కలియ తిరిగి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి వనజ, జిల్లా మేనేజర్, సివిల్ సప్లై కొండలరావు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రొసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్, ఓపిఓ అధికారులు ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి క్రాంతి వల్లూరు అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రొసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారులు (ఏపీఓ), ఇతర ప్రొసైడింగ్ అధికారులకు మూడు రోజుల పాటు శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ మూడు రోజుల శిక్షణా తరగతులు ఉదయం, మధ్యాహ్నం ఆరు సెషన్ల వారీగా(1521) మందికి శిక్షణకు కేటాయించగా (1397) హాజరయ్యారని, వివిధ కారణాల వల్ల (124) గైర్హాజరైనట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొన్న వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఈవీఎంల పనితీరు పోలింగ్ కేంద్రంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరమైన అన్ని ఏర్పాట్లు గురించి మాస్టర్ ట్రైనర్స్‌చే శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా ఎన్నికల అధికారి. కలెక్టర్ క్రాంతి వల్లూరు. అదనపు కలెక్టర్ రెవిన్యూ మాధురి పాల్గొన్నారు . ఈ సందర్భముగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా విధులు కేటాయించిన ప్రొసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్, అధికారులు ఎన్నికలలో కీలక బాధ్యత పోషించాల్సి ఉంటుందని, అందుకోసం పక్కాగా ఎన్నికల నియమ నిబంధనలు, హ్యాండ్ బుక్, ద్వారా మాస్టర్ ట్రైనర్స్ తెలిపిన సూచనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు, ఓపిఓ అధికారులు చాల కీలకంగా వ్యవహరించాల్సి ఉందని ఆమె అన్నారు. ఏదైనా సమస్యలు, సందేహాలు, సలహాలు, సూచనల కోసం మాస్టర్ ట్రైనర్స్, పై అధికారులను సంప్రదించాలని తెలిపారు, పోలింగ్ సిబ్బంది అందరు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మాధురి, తహసీల్దార్లు బిక్షపతి, రాధా, సంగ్రామరెడ్డి, రంగారావు, మాస్టర్ ట్రైనర్స్ , ఎన్నికల విభాగం సిబ్బంది, ప్రొసైడింగ్, అసిస్టెంట్ ప్రొసైడింగ్, ఇతర ప్రొసైడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ వేదింపులకు యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-జోగిపేట

ఆన్లైన్‌లో ఓ యువకుడు లోన్ తీసుకోవడంతో వారి వేధింపులు తాళలేక ఓ యువకుడు మృతి చెందిన ఘటన అందోలు మండల పరిధిలోని కన్సాన్పల్లి గ్రామంలో గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జోగిపేట ఎస్ఐ అరుణ్‌కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గ్రామానికి చెందిన కాడెం శ్రీకాంత్(21) సదాశివపేటలోని ఎంఆర్ఎఫ్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆన్లైన్ లోన్ యాప్ ద్వారా రూ.20 వేల రుణం తీసుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత తీసుకున్న రుణం చెల్లించినా మరి కొన్ని డబ్బులు కట్టాలని వేధించడంతో సుమారుగా రూ.1.30వేలు చెల్లించినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. వారి వేధింపులు భరించలేనంతగా అశ్లీల, అసభ్యకర పోస్టులు పెట్టడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. ఈ విషయం తన కుటుంబ సభ్యులకు తెలియడంతో మనస్థాపానికి గురైన యువకుడు మార్చి 31న గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సంగారెడ్డిలో చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు తెలిపారు. ఈ విషయమై మృతుని తండ్రి పోచయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపునకు సహకరించాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

దేశ రాజకీయ విలువలు భ్రష్టు పడుతున్న కాలంలో ఆ విలువలను కాపాడటానికి భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం)అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో గురువారం ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షతన పార్టీ పట్టణ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మల్లారెడ్డి హాజరై ... వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) కూడా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీలో ఉంటుందని, అందువల్ల చేర్యాల ప్రాంతంలోని పార్టీ క్యాడర్ ను కదిలించి అభ్యర్థి గెలుపుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికరైతు చట్టాలు,కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు తీసుకొచ్చి అమలు చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి,పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్ కుమార్,పార్టీ సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి, శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ,రాళ్లబండి భాస్కర్,ఎర్రబోస్ అశోక్, ఆముదాల రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి మెమో జారీ చేయడం సిగ్గుచేటు

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-సిద్దిపేట

పదవ తరగతి విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయకుండా మెమో జారీ చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు చంద్రభానుపై చర్యలు తీసుకోవాలని గతం లో జిల్లా కలెక్టర్ మనోజ్ చౌదరికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారులు తుతూ మాత్రం గా షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడమంటే ప్రత్యక్షంగా ఉపాధ్యాయుడిని కాపాడడమే అని అన్నారు. గతంలో కూడా నంగునూరు పాఠశాలలో జరిగిన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని, జిల్లా పోలీస్ కమిషనర్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమూదాల రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండంసంజీవ్ కుమార్, అజయ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వేలూరులో దొంగల బీభత్సం

నవతెలంగాణ-వర్గల్: వర్గల్ మండలం వేలూరు గ్రామంలో బుధవారం రాత్రి దుండగులు భీబత్సం సృష్టించారు. తాళాలు వేసిన ఇండ్లే లక్ష్యంగా 8 ఇండ్లలో వరుస చోరీలు చేశారు. గౌరారం ఎస్సై శివకుమార్, గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వేలూరు గ్రామంలో చీమల నవీన్, కుమ్మరి వేణు, గడ్డం లక్ష్మణ్, కటికల పెంటయ్య, కటికే భగ్యమ్మ మల్యాల దశరథ, కటిక చంద్రయ్య, కటిక మల్లేశం కుటుంబ సభ్యులు వేర్వేరు పనుల నిమిత్తం ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. అదే అదునుగా బుధవారం రాత్రి ఆయా ఇండ్లలో దొంగలు అందినకాడికి 27 తులాల బంగారం, 30 తులాల వెండి, రూ.6 లక్షల వరకు నగదు ఎత్తుకెళ్లారు. గురువారం ఉదయం చుట్టుపక్క ఇండ్ల వారు పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు పోలీస్‌లకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌తో విచారణ జరిపారు. బాధితులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. అందులో భాగంగా వేలూరు, అనంతగిరి పల్లి గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలు ఎస్సై సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ -జహీరాబాద్



ప్రముఖ విద్యావేత్త మారెల్లి వెంకటయ్య కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మాణిక్యరావు శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎస్వీ కళ్యాణ మండపంలో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల అధ్యక్షులు వెంకటేశం,నాయకులు నామరవి కిరణ్,బరూర్.దత్త్రాత్రి ముదిరాజ్,ఎండీ.ముర్తుజ,రమేష్,తదితరులు పాల్గొన్నారు .

నూతన వధూవరులను ఆశీర్వదించిన

మంత్రి దామోదర్ రాజనర్సింహ
నవ తెలంగాణ -పుల్కల్



పుల్కల్ గ్రామ 12వ వార్డు మాజీ సభ్యులైన మంగలి రాజు సోదరుడైన మంగలి మహేష్ సౌజన్య వివాహం శుక్రవారం చౌటాకుర్ మండలం సారాపల్లి గ్రామ శివారులో ఉన్న పి పి ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుల్కల్ గ్రామ అధ్యక్షులు మన్నె విట్టల్ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ చక్రియాల మాజీ సర్పంచ్ అందోల్ కృష్ణ బెస్త పాండరీ సాలె దుర్గయ్య మంగలి నర్సింలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బెల్టు షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిపై కేసుల నమోదు

జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి
నవతెలంగాణ - జోగిపేట

బెల్టు షాపులు నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు జోగిపేట ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి అందోల్ మండల పరిధిలోని నాదులాపూర్ గ్రామంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై విజయ్ కుమార్ తో పాటు తమ సిబ్బందితో దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. వారి వద్ద నుంచి 3.6 లీటర్ల మద్యం, మరొకరి వద్ద నుంచి 4.8 లీటర్ల లిక్కర్ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

పూర్వ విద్యార్థులకు వన్ టైం ఛాన్స్

ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హరికుమార్
నవ తెలంగాణ - జహీరాబాద్

ఉస్మానియాయూనివర్సిటీ పరిధిలోని కాలేజీలో డిగ్రీ చదివి ఫెయిల్ అయిన 2000-2001, నుండి 2018-19 విద్యా సంవత్సరం వరకు విద్యార్థులకు పరీక్ష రాసుకునేందుకు వన్ టైం ఛాన్స్ ఇవ్వడం జరిగిందని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ తెలిపారు. చాలా ఏండ్ల క్రితం ఇయర్ వైస్ సెమిస్టర్ చదువుకున్న బి ఏ, బి బి ఏ, బి కామ్ డీఎస్సీ తదితర డిగ్రీ కోర్సుల్లో విద్యార్థుల విజ్ఞప్తి మేరకు ఓయూ అధికారులు తిరిగి వారు పరీక్ష రాసుకునేందుకు అవకాశం కల్పించారన్నారు.. మే, జూన్ లో జరిగే డిగ్రీ వన్ టైం ఛాన్స్ ఫీజు చెల్లించే అవకాశం కల్పించారు. ఇట్టి అవకాశాన్ని ఆచార్య డిగ్రీ కళాశాలలో చదువుకున్న విద్యార్థులతో పాటు వివిధ కాలేజీలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈనెల 15 వరకు పరీక్షా ఫీజు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరికుమార్ తెలియజేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనివార్యం

పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్



నవతెలంగాణ - జహీరాబాద్

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ అనివార్యం కానీ విధులు నిర్వహించిన కాలంలో వారు చేసినటువంటి సేవలు ఎల్లప్పుడూ శాశ్వతంగా ఉంటాయని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు. గురువారం చిరాగ్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరపున హెచ్ఎం రేణుకదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మణ్ హాజరై ప్రసంగించారు . ఈ కార్యక్రమానికి అతిథులు గా జహీరాబాద్ అధ్యక్షులు తులసీ రామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మనూర్ ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పటేల్ రాజేందర్ రావు, జహీరాబాద్ ఎంఈఓ బస్వారాజ్,రిటైర్డ్ జేసీ సురేష్ కుమార్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సెక్టార్ అధికారులు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



నవ తెలంగాణ - సిద్దిపేట కలెక్టరేట్

లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అదికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు జరిగాయి. జిల్లా మాస్టర్ ట్రైనర్ అధికారి అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సెక్టార్ అధికారులకు విధులను గూర్చి క్లుప్తంగా వివరించారు. జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. జారి చేయబడిన పోలింగ్ స్టేషన్లకు రూట్ మ్యాప్ ను తయారు చేసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ చేపట్టేటప్పుడు ఆయా తాసిల్దార్, బిఎల్వోల సహాయం తీసుకోవాలన్నారు. ఈవీఎం మిషన్లో డిస్ట్రిబ్యూషన్ నుండి పోలింగ్ ప్రక్రియ ముగిసి కౌంటింగ్ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచే వరకు బాధ్యత సెక్టార్ అధికారులదేనని అన్నారు. ఈసీఐ గైడెన్స్ ఉన్న అంశాలను జాగ్రత్తగా చదివి వాటి ప్రకారమే పోలింగ్ ప్రక్రియ .నడిచే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్ డిపిఓ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు



నవతెలంగాణ - ఝరాసంగం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఝరాసంగం గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు జైపాల్,సామెల్,ఏసప్ప,రాజు, యాదులు,నర్సింలు,చింటూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ పార్లమెంటు ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగమేశ్,సంగప్ప, రవికుమార్,చంద్రప్ప,సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోహెడ : మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనంలో గురువారం మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహానీయుల జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల జాన్ అధ్యక్షతన కమిటీ మండల అధ్యక్షుడిగా రాగుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా మంద ధర్మయ్య, మంద రాజయ్య, పొన్నాల లక్ష్మయ్య, సలహాదారులుగా ఎత్తి పద్మయ్య, బండెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, కమిటీ సభ్యులుగా తలారి నర్సయ్య బండెల రాజమౌళి, ఆరె జగదీష్, ర్యాగటి బాబు, బిట్ల మల్లేష్, ఎత్తి నగేష్, సిహెచ్.కిష్టస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకుల మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మండల ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపాలిటీలో అక్రమ కట్టడాల జోరు

ప్రభుత్వ ఆదాయానికి గండి...
పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు
నవతెలంగాణ - ఐడీఏ బొల్లారం





బొల్లారం మున్సిపాలిటీలో తాము గీసిందే గీత రాసిందే రాత అనే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారు. వీరి కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ మున్సిపల్ అధికారులపై ఉన్నతాధికారుల అజమాయిషీ లేకపోవడంతో పట్టణంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అభివృద్ధిలో మున్సిపాలిటీ దూసుకుపోతున్న అక్రమ నిర్మాణాల పీడ మాత్రం వీడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు .అక్రమ కట్టడాలకు ప్రజాప్రతినిధులు అండగా నిలవడంపై వారు మండిపడుతున్నారు. ఇప్పటికైనా తమ తీరు మార్చుకొని అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న పట్టణంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీ మీద అక్రమ నిర్మాణాల నీడపడింది. దీనికి అడ్డు చెప్పాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు మౌనంగా ఉంటున్నారు. ఇక్కడ భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి దీంతో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా తీసుకున్న అనుమతులకు చేపట్టే నిర్మాణాలకు పొంతన ఉండడం లేదు. బహుళ అంతస్తులు, సెల్లార్ల నిర్మాణం, సెట్ బ్యాక్ లు లేకపోవడం ఇలాంటి ఎన్నో అవకతవకలు ఆయా నిర్మాణాల్లో కనిపిస్తున్నాయి . అధికారులకు, ప్రజాప్రతినిధులకు ముడుపులు చెల్లిస్తూ ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో టీ ఎస్ బీ పాస్ ను ప్రవేశపెట్టింది టీఎస్ బీ.పాస్ ప్రకారం నూతన కట్టడాల నిర్మాణాల కోసం మున్సిపల్ అధికారులు అన్ని విధాలుగా పరిశీలించి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది కానీ ఇక్కడ అధికారులు ఎటువంటి పరిశీలన చేయకుండానే అనుమతులు ఇస్తున్నారు ఎక్కడ నూతన నిర్మాణం చేపట్టినా ఆ నిర్మాణం నిబంధనల ప్రకారం ఉన్నదా లేదా అని పరిశీలించి చర్యలు తీసుకోవాలి. కానీ బొల్లారం మున్సిపాలిటీలో మాత్రం అధికారులు మొద్దు నిద్రపోతున్నారని మున్సిపాలిటీలో యధేచ్చగా అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నా వాటి వంక చూడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న కమిషనర్ ఆధీనంలో ఉండే టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పట్టించుకోకపోవడం అనేక సందేహాలకు ఊతమిస్తున్నాయి .సామాన్యుల వద్ద ముక్కుపిండి పన్నులు వసూలు చేసే అధికారులు అక్రమ నిర్మాణాలను ఉపేక్షించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న టిపిఓ అమీన్పూర్ మున్సిపాలిటీలో మూడు రోజులు బొల్లారంలో మూడు రోజులు వేర్వేరు చోట విధులు నిర్వహిస్తున్నారు. టిపిఓ విధులకు హాజరైన మూడు రోజులు అక్రమ నిర్మాణాలపై ఎవరి ఫిర్యాదు చేసినా తనకు తెలవదు అని కమిషనర్‌ను అడగాలని సమాధానం చెప్తాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలు పట్టణంలో మునిసిపల్ లో టౌన్ ప్లానింగ్ విభాగం ఉందా లేదా అనే సందేహం కలిగేలా పనితీరు ఉందని ప్రజల ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం
మంగతాయారు, మున్సిపల్ కమిషనర్



అక్రమ నిర్మాణాలు తమ దష్టికి రాలేదని తమ దృష్టికి వచ్చిన వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పి నోటీసులు జారీ చేస్తున్నామని ఇందులో ఎలాంటి రాజకీయ వత్తిడి లేవని అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు.

వడదెబ్బపై అప్రమత్తం చేయాలి

తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు..
జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
పాటి గ్రామ పంచాయతీ,ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య ఆకస్మిక తనిఖీ
నవ తెలంగాణ - పటాన్ చెరు



వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జిల్లాలోని మండలం లోని పాటి గ్రామపంచాయతీ కార్యాలయం, ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గ్రామంలో మిషన్ భగీరథ కనెక్షన్లు,త్రాగునీటి సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,5 సింగల్ ఫేస్ , ఏడు, 3 ఫేస్ మోటర్లు ఉన్నాయని,12 బోర్లు రన్నింగ్ లో వున్నాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. 08455276155 ఫోన్ నెంబర్ ను డ్రింకింగ్ వాటర్ కంట్రోల్ రూమ్ నెంబర్ అందరికి తెలిసేలా ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణతో తాగునీటి సమస్యను అధిగమించాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలన్నారు. గ్రామంలో వడదెబ్బపై విస్తృత ప్రచారం చేయాలని, ఎవరైనా వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని, పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఓఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. 05 సంవత్సరాల లోపు పిల్లలు , 60 సంవత్సరాలు పైబడిన పెద్దలు,వృద్ధులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అన్నారు.ఉపాధి హామీ కూలీలు 12 గంటలలోపు పనులు పూర్తీ చేసుకోవాలన్నారు. వాటర్ ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఓఆర్ ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ముత్తంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వేసవి వడదెబ్బకు సంబంధించిన మందుల కొరత లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు . వేసవి లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఇన్చార్జి అధికారులు శ్రీనివాస్, ఏఈఓ శ్రీనివాస్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, కార్మికుల కుటుంబాల పట్ల నిర్లక్ష్యం తగదు

- ఈఎస్ఐ డిస్పెన్సరీ(హాస్పిటల్)కి రెంట్ కట్టకుండా తాళం వేయడం దుర్మార్గం..
- జహీరాబాద్‌లో సొంత భవనంతో కూడిన
- 50పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి...
- ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన సిఐటీయు నాయకులు





నవతెలంగాణ -జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఈఎస్ఐ 50 పడకల వైద్యశాల నిర్మించి ఉన్న డిస్పెన్సరీకి అద్దె చెల్లించి వెంటనే సేవలు ప్రారంభించాలని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్ ఆర్డీవోకు మెమోరండాన్ని ఇచ్చిన అనంతర ఆయన మాట్లాడుతూ జహీరాబాద్ రోజు రోజుకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, కొత్త సంస్థలు పరిశ్రమలు వస్తున్నాయని ఇలాంటి ప్రాంతంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలో కనీస సౌకర్యాలు లేకుండా ఉందంటే కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏ స్థాయిలో వివక్షత ఉందో తెలుస్తుందని అన్నారు. కనీసం అద్దె భవనంలో కొనసాగుతున్న భవనానికి రెంటు కట్టకుండా తాళం వేసే పరిస్థితి రావడం సరైన పద్ధతి కాదని, దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే డిస్పెన్సరీ తెరిపించి కార్మికుల కుటుంబాలకు కార్మికులకు వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెల లక్షల రూపాయలు ఈఎస్ఐ కి కార్మికులు డబ్బులు చెల్లిస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలతో కూడిన వైద్యం అందడం లేదని, రెండు రోజులుగా ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేయడంతో వందలాది మంది కార్మికులు, కార్మికుల కుటుంబాలు అనారోగ్యాలకు గురైన వారు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అద్దె భవనంలో కొనసాగుతున్న దానికి అద్దె ఇవ్వక పోవడంతో తాళం వేసే పరిస్థితి రావడం దుర్మార్గమని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, పెరుగుతున్న కార్మికుల సంఖ్యకు అనుగుణంగా 50పడకల హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా మహీంద్రా యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు మోహన్, సందీప్, నరేష్, బాలరాజ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భద్రకాళి కేతకి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం





నవతెలంగాణ - గుమ్మడిదల

ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరన్న గూడెం పంచాయతీ పరిధిలోని భద్రకాళి కేతకి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణం నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరై తిలకించాలని ఆలయ నిర్వాహక అధికారి ఉప్పల శశిధర్ గుప్తా తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలను కల్పించామని ఉచిత భోజన వసతి కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుందన్నారు. ఆలయ సిబ్బందితోపాటు వీరన్న గూడెం బొంతపల్లి పంచాయతీ సిబ్బంది పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాల శుభ్రతను పాటించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి కుమార్ గౌడ్, ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్ ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారు

నవతెలంగాణ - జహీరాబాద్



విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగినప్పుడు ఏ రంగంలోనైనా రాణించగలుగుతారని ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త సతీష్ అన్నారు గురువారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాల విద్యార్థినుల చేత రైతు సదస్సు కార్యక్రమం జహీరాబాద్ మండలం రంజోల్ రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో విద్యాన కళాశాల ప్రొఫెసర్లు , ఫల పరిశోధన కేంద్రం సంగారెడ్డి శాస్త్రవేత్త నితీష్ ఉద్యాన అధికారి శైలజ కషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త వరప్రసాద్ ఉద్యాన శాస్త్రవేత్త శైలజ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు . ఈ కార్యక్రమంలో గత మూడు నెలలుగా చిన్న హైదరాబాద్ రంజోల్ గ్రామాల్లో రైతులతో మమేకమై వారు సాగు చేస్తున్న వ్యవసాయ పద్ధతులను నేర్చుకున్నటువంటి వివిధ పద్ధతులను సంబంధించి ప్రదర్శనలు నిర్వహించారు. ఇందులో వర్మి కంపోస్ట్ తయారీ, ఫాంపాడు నిర్మాణం ,షెడ్ నెట్, పాలీహౌస్ నిర్మాణం మొదలగు అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి గత మూడు నెలలుగా వివిధ పంటలపై శిక్షణ ఇచ్చినటువంటి జహీరాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ తమకు ఎంతగానో నేర్పించారని కొనియాడుతూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థుల గత మూడు నెలలుగా నేర్చుకున్నటువంటి అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.

గురుకులంలో పిఎం శ్రీ

నవతెలంగాణ జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో గురువారం పి ఎం శ్రీ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా, మ్యాథ్స్, సైన్స్ విషయాలలో సర్కిల్ రంగోలి ఈవెంట్స్ చేపట్టి, విజేతలుగా నిలిచిన విద్యార్థి బృందాలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి, గాయత్రి, నరహరి బందం పాల్గొన్నారు.

చందాపూర్ మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి

సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బీ నాగేశ్వరరావు



నవతెలంగాణ - పటాన్ చెరు

హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులోని ఎస్ బీ ఆర్గానిక్ పరిశ్రమలో రియాక్టర్లు పేలి మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు పరిశ్రమ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం జనరల్ షిఫ్ట్ ముగుస్తున్న సమయంలో రియాక్టర్ పేలి ఏడుగురు కార్మికులు మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మరో 20 మంది కార్మికులు తీవ్రంగా గాయపడడం జరిగిందన్నారు. గాయపడిన కార్మికులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు, ప్రమాదానికి కారణమైన పరిశ్రమ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన..

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని బేగంపేట ప్రభుత్వోన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏఎస్ఐ శంకర్ రావు గురువారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వకూడదని విద్యార్థులకు ఏఎస్ఐ శంకర్ రావు సూచించారు. హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య,కానిస్టేబుల్ రాజేందర్ నాయక్,పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి



నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలని గజ్వేల్ ఎస్ఐ సైదా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, బాల్యవివాహాలు, సైబర్ నేరాల, గుడ్ టచ్, బాడ్ టచ్, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావివ్వకూడదన్నారు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని సూచించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కరీముద్దీన్, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్ల శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్ల మహేష్, రామచంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

మెదక్

శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-జగదేవపూర్

సైబర్ నేరాలపై వట్టిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఐ చంద్రమోహన్ గురువారం అవగాహన కల్పించారు. పిల్లలు , మహిళలు అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేసి సమాచారాన్ని అందించాలన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సరోజ , ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, విమల, సుకృత్ తదితరులు ఉన్నారు. పోలీస్ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి సీసీ రోడ్డుతో వాహనదారుల ఇబ్బందులు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో బాబీ సేట్ రైస్ మిల్ వెనుక నుంచి ఎస్సీ కాలనీ వెళ్లే దారిలో సీసీ రోడ్డు వేశారు. కానీ రోడ్డు క్యూరింగ్ కొరకు నీరు నిల్వ ఉండడానికి కట్టిన కట్టలను తొలగించలేదు. దాని వల్ల ద్విచక్ర వాహన దారులకు ఇబ్బందికరంగా మారింది. ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇవ్వాలంటే, సిసి రోడ్డుకు పక్కగా మట్టి వేయకపోవడం వల్ల పక్కకి జరగడం కష్టంగా మారింది. దీనివల్ల చాలామంది ద్విచక్ర వాహనదారులు పడిపోయి గాయాల పాలవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం ద్విచక్ర వాహనదారుడు ఆ దారి గుండా పోతూ తన కూతురుతో సహా కిందపడి గాయాల పాలయ్యారు. గాయాలవడం వల్ల ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా వేసిన కట్టలను తొలగించాలని, ఇరుపక్కల మట్టి పోయాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు పనులు అసంపూర్తిగా ఉంచిన కాంటాక్టర్‌పై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్ అప్పగించిన పోలీసులు



నవతెలంగాణ -చేగుంట

చేగుంట మండల కేంద్రంలో గత మూడు నెలల క్రితం రామాయంపేట మండలం సుతార్ పల్లి గ్రామానికి చెందిన కాట్రాల దేవర అనే వ్యక్తి తన స్మార్ట్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు, చేగుంట స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సిఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి ఫోన్‌ను గుర్తించి బాధితుడు కాట్రాల దేవరకు ఎస్సై టు మల్లారెడ్డి గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో నేరుగా అందజేశారు. బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీలకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలోని బీరప్ప కుంటలో 160 మంది ఉపాధి హామీ గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ శశిరేఖ మాట్లాడుతూ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాల ప్రకారం రూ.300 లను ప్రతికూలికి నిర్ణయించడం జరిగిందన్నారు. కొలతల ప్రకారము ప్రతి కూలికి రూ.300లు చెల్లించడం జరుగుతుందన్నారు. పని చేసిన తర్వాత సరియైన కొలతలు లేనట్లయితే తక్కువ డబ్బులు వస్తాయన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉదయము 7.30 గంటల నుంచి పదిన్నర గంటల వరకు పనిచేయాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పెళ్లికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త సాకలి శ్రీనివాస్ కూతురు వివాహానికి మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నంద్యాల బాల్రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహ్మద్ గౌస్, దుబ్బరాజ గౌడ్, వెంకట్ గౌడ్, నగేష్, మోహన్ రెడ్డి, కేశాల యాదగిరి, సాకలి రవి, తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ సెల్ నాయకుడిని పరామర్శించిన నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు చీగులపల్లి ప్రభాకర్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు. నార్సింగి మండల కేంద్రంలో గురువారం ఎస్సీ సెల్ నాయకులు చిగులపల్లి ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ బానాపురం కృష్ణారెడ్డి ఆయన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ అండదండలు ఎల్లప్పుడూ తోడు ఉంటాయని సాంత్వన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి బాబు, సీనియర్ నాయకులు ఆకుల మల్లేశం గౌడ్, ఏశి రెడ్డి, సిద్దు తదితరులు పాల్గొన్నారు

ఒక నెల ఉచితం..మరో నెల చార్జీ

- గృహజ్యోతి పథకంతో వినియోగదారుల గగ్గోలు
- 190 విద్యుత్ వినియోగానికి రూ.1139 చార్జీల



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతి పథకం ఒకటి. ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసున్నా ఎక్కడో ఒక చోట లోపాలు తలెత్తున్నాయి. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వినియోగం వరకు ఉచితంగా విద్యుతును అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామానికి చెందిన కనగండ్ల స్వప్న ఈ నెలలో 190 యూనిట్ల విద్యుత్ వినియోగించింది. విద్యుత్ సిబ్బంది రూ.1139 రూ విద్యుత్ చార్జీ విదించారు. సుమారు 200 యూనిట్ల లోపు వినియోగించిన వినియోగదారులకు విద్యుత్ చార్జీల మోతమోగిస్తుండడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకంపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గృహజ్యోతి పథకాన్ని ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని వినియోగదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యుత్ చార్జీ రశీదుపై ఏఈ చాంద్ పాషాను వివరణ కోరగా నెలలో వినియోగించే నిర్దిష్ట విద్యుత్ వినియోగంపై గృహజ్యోతి పథకం వినియోగదారులకు వర్తిస్తుందని తెలిపారు. కనగండ్ల స్వప్న ఈ నెల నిర్దిష్ట విద్యుత్ వినియోగం 211 యూనిట్లు రావడంతో గృహజ్యోతి పథకం వర్తించక విద్యుత్ చార్జీ నమోదైందని ఏఈ తెలిపారు.

పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటాలి



- చదివే లక్ష్యంగా ముందుకు వెళ్లాలి.
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మాలిక్ మను చౌదరి



నవతెలంగాణ-గజ్వేల్.

పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మాలిక్ మను చౌదరి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని పోలిస్ స్టేషన్ ప్రక్కన గల బిల్డింగ్‌లో తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1,2,3,4 తదితర పోటీ పరీక్షలకుగాను ఉచిత శిక్షణ శిబిరాన్ని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కవితతో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడంతోపాటు మంచి ఫలితాలు సాధించి ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీకాంత్ స్టడీ సర్కిల్ గురించి పూర్తి వివరాలు కలెక్టర్‌కు వివరించారు. దాదాపు ఉమ్మడి జిల్లాలో 150 మందికి పైగా తదితర విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పొందినట్లు ఆయన గుర్తు చేశారు. అభ్యర్థులు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత శిక్షణలో అనేక అంశాలను వివరిస్తుందన్నారు. అభ్యర్థులు రోజు వారిగా ఓకే సబ్జెక్ట్ కాకుండా సెషన్ వైస్ సబ్జెక్ట్ తరగతులు నడిచేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. స్టడి మెటీరియల్ ముందుగానే ఇస్తే చదువుకోడానికి సులభంగా ఉంటుందని కలెక్టర్‌ను కోరగా, సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ తన సివిల్స్ పరీక్షల అనుభవాలను గుర్తుచేసుకుంటు కొన్ని సూచనలు చేశారు. ఎంత కఠినమైన పరీక్షనైనా రాయగలిగేలా ప్రిపేర్ కావాలన్నారు. పరీక్షలో ఉన్న సబ్జెక్ట్ సెలబస్ ని పూర్తి చేసి రివిజన్ చెస్తునే ఉండాలన్నారు. చదువు నుంచి దూరం చేసే ఎలాంటి అవరోధాల జోలికి పోవద్దని సోషల్ మీడియాను పూర్తిగా దూరం పెట్టాలన్నారు. ఈ మూడునెలల ప్రాపర్ టైం టెబుల్ తయారి చేసుకుని ఒక్క నిమిషం వృదా అయినా మన లక్ష్యం కోల్పోతామనే భయం ఉండాలన్నారు. ఎన్ని గంటలు చదివినా నిద్ర 7-8 గంటలు తప్పనిసరి అన్నారు. ఏదో మొక్కు బడిగా చుద్దాం, ఒక సారి ట్రై చేద్దామని చులకనగా పరిక్షలకి ప్రిపెర్ కావద్దన్నారు. దృఢ సంకల్పంతో 100% జాబ్ సాధించాలని బలంగా కోరుకుంటూ అందరికీ అల్ ద బెస్ట్ తెలిపారు.

పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఓ, ఏపిఓ లకు ఏర్పాటుచేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలి సారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా నేర్చుకోవాలన్నారు. ఎన్నికల శిక్షణలో భాగంగా తొలి విడత శిక్షణ ఇప్పటికే అందజేయడం జరిగిందని, మొదటి దఫా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నిక నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వివి ప్యాట్‌ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరిగిందని, శిక్షణ పొందే అధికారులు అట్టి ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సిసి కెమెరాలు అమర్చడం జరిగిందని సూచించారు. మొదటి విడత శిక్షణలో భాగంగా 488 మంది పిఓ లు, ఏపిఓలు శిక్షణ పొందినట్లు తెలిపారు. రెండో విడత శిక్షణ ఈ నెల 06 తేదీన కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు



ఎన్నికల అధికారి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో జై చంద్రారెడ్డి, తహశీల్దార్లు శ్రీనివాస్, లక్ష్మణ్ బాబు, నారాయణ, రజని, సురేష్, మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

పదవులు ముఖ్యం కాదు, పేదల సంక్షేమమే లక్ష్యం



- ఏ గ్రామానికి వెళ్లినా కాంగ్రెస్ ఉంది
- భారీ మెజారిటీతో నీలం మధును గెలిపించుకుంటాం
- రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి

నవతెలంగాణ-మనోహరాబాద్

తనకు పదవులు ముఖ్యం కాదని పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమని ప్రజల అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర మాజీ ఫుడ్స్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలంలోని రామాయిపల్లిలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఒక ముఖ్యమంత్రి కూతురు లిక్కర్ స్కాంలో జైలుకు వెల్లడంతో భవిష్యత్ ఏంటనేది అందరికి అర్థమవుతుందని ప్రజలంతా కారుపై ఆగ్రహంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కారు పూర్తిగా షెడ్డుకు వెళ్లిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీవైపే ప్రజలంతా ఉన్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. తనకు పదవులు ముఖ్యం కాదని ఎక్కడ ఉన్నా పేద ప్రజల అభివృద్ధ సంక్షేమం కోసం పాటు పడతానని పేర్కొన్నారు. మైనంపల్లి హన్మంతరావ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిల సూచనలతో వారితో కలిసి నియోజక వర్గ అభివృద్ధి కోసం పాటు పడతానని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి చేయడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అందుబాటులో ఉండి వారికి సేవచేస్తానని తెలిపారు. మండలంలోని రామాయిపల్లిలోనే తాను ఇల్లు నిర్మించుకుని ఉంటున్నానని,సేవచేయడానికి అందరికి అందుబాటులో ఉంటానని ఏసమయంలోనైనా తనవద్దకు రావచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయితీలలో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్ బిల్లులు కాని ఎలాంటి సమస్యలు ఉన్నా తూంకుంట నర్సారెడ్డి, మైనంపల్లి హన్మంతరావ్‌ల ద్వార అందరిని ఆదుకుంటానని ఆయన పేర్కొన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా తనవద్దకు రావాలని పేద ల సంక్షేమం కోసం పాటుపడతానని, పేదల అభివృద్ధి కోసమే తాన కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముఖ్య ఉద్దేశ్యమని తాను పదవులు ఆశించి పార్టీ మారలేదని ఎలక్షన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు రమేష్, అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు



- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్

జిల్లాలోని వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెదక్ జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐకేపీ గ్రామ సంఘాల ద్వారా 108, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 279, డిసిఎంఎస్ ద్వారా 13, రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా 10 మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రతీ రైతు పండించే వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయటానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రెండు నుంచి మూడు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్ అన్ని వసతులు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ దళారులను, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూం నెంబర్‌కు 9281103685 రైతులు సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వినియోగించుకొని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని తెలియజేశారు.

ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షకార్యదర్శులుగా సంతోష్, అజయ్



నవతెలంగాణ -మెదక్

ఎస్ఎఫ్ఐ నూతన జిల్లా కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ 27వ మహాసభలు జగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకత్వం 15 మందితో కూడిన నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సంతోష్ అజయ్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. విద్యార్థుల పక్షాన నిలబడి విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తామని, ఎస్ఎఫ్ఐ ల క్ష్య ంకోసం పని చేయడం జరుగుతుందన్నారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు పరచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, హాస్టల్ విద్యార్థులకు రాగి జావ అందించాలని తెలిపారు. తమను ఎన్నిక చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వానికి అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీలో జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రావణి, నవీన్, జిల్లా సహాయ కార్యదర్శిగా కార్తీక్, జిల్లా కమిటీ సభ్యులుగా ప్రవీణ్, కౌశిక్, జగన్, మహేందర్, కృపను ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

కేంద్ర భద్రత బలగాలతో రక్షణ కవాతు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం, నూతన మాసాయిపేట్ మండలం, మక్క రాజుపేట గ్రామాలలో మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రామాయంపేట సిఐ వెంకటేష్, చేగుంట ఎస్సై బాలరాజు, సిబ్బందితో కలిసి కేంద్ర భద్రత బలగాలతో రక్షణ కవాతును గురువారం నిర్వహించారు. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల్లో జరిగే పార్లమెంటు ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకునేందుకు, వారు ఎటువంటి భయభ్రాంతులకు గురవకుండా చూడాలని ఈ రక్షణ కవాతు నిర్వహిస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు. ఓటును మద్యానికి, డబ్బుకు బానిసవ్వకుండా ప్రతి వ్యక్తి ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు సూచించారు. రాజకీయ నాయకులు ఓటర్లను మద్యం, డబ్బుతో మభ్యపెట్టిన వారిని భయభ్రాంతులకు గురిచేసినా చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామసభ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గురువారం నాడు గ్రామ ప్రత్యేక అధికారి సుధాకర్ దేశ్ముఖ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఈ గ్రామసభలో గ్రామంలో గల పలు అంశాల గురించి చర్చించడం జరిగిందన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని గ్రామస్తులు కోరడం జరిగిందన్నారు. గ్రామంలో గల ఒకటో వార్డులో నీటి ఎద్దడి అధికంగా ఉండడంతో బోరు మోటర్ తీసుకువచ్చి బోరుబావిలో దించామని తెలిపారు. మరికొన్ని రోజుల్లో అన్ని వార్డులలో నీటి సమస్యలు తీర్చడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామంలో జరిగే ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనుల్లో ఉన్నే సమస్యలను గ్రామస్తులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రహాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పూరి గుడిసే, టాటా ఏసీ వాహనం దగ్ధం



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశాత్తు పూరి గుడిసే. టాటా ఏసీ వాహనం పూర్తిగా దగ్ధమైన సంఘటన గురువారం మండల పరిధిలోని శుక్లాల్ పేట్ తండాలో చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రమవత్ బాబు టాటా ఏసి వాహనం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. బిక్యా దంపతులు గుడిసెలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో తండా సమీపంలో నివాసం ఉండే గుడిసె పక్కన వాహనం పెట్టి కుటుంబ సభ్యులతో వ్యవసాయ పనులకు వెళ్లారు. ఈ క్రమంలో గుడిసెకు నిప్పు అంటుకోవడంతో గమనించిన తండావాసులు బాబుకు సమాచారం తెలిపారు. అక్కడకు వెళ్లి పరిశీలించగా అప్పటికే గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో నిత్యావసర సరుకులతో పాటు కాగితాలు, రూ.90 వేల నగదు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో సుమారు రూ.6 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. తండావాసులు అగ్ని మాపక వాహనానికి సమాచారం అందించగా ఘటన స్థలానికి వాహనం చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రభుత్వపరంగా బాబు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

నందిగామలో లాబర్తి సంపర్క్ యోజన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గురువారం లాబర్తి సంపర్కు యోజన కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో గడపగడపకు తిరుగుతూ బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. మోడీజీ, ఫిర్ ఏక్ బార్ మోడీ జీ సర్కార్ నినాదంతో ప్రతి గడపను సందర్శించి బిజెపికి ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం చేయడం జరిగిందని మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. మెదక్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు గెలుపే లక్ష్యంగా గ్రామంలోని ప్రతి గడపగడపకు వెళ్లి కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ బిజెపి సీనియర్ నాయకుడు ఆకుల రమేష్ ,బాజా అంజయ్య ఆకుల శీను ,నాలం నాగరాజ్ గౌడ్ కిషన్ నాయక్ ఆకుల రాములు బజ లింగం వివిధ కార్యకర్తలు పాలొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- నేడు రాందాస్ చౌరస్తాలో సత్యాగ్రహ దీక్ష
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నిక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రైతులకు ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, వరికి క్వింటాలుకు అదనంగా రూ. 500 చెల్లించాలని, రైతు కూలీకి రూ. 12 వేలు, రైతుబంధు ఎకరాకు రూ.15 వేలను ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5వ తేదీన శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉదయము 10 గంటలకు కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ దీక్షకు కార్యకర్తలు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట: మండల పరిధిలోని జెడ్చెరువు తండాకు చెందిన రమావత్ బాబు, అంబిల కూతురు పెళ్లికి డాక్టర్ మోహన్ నాయక్ పుస్తె మట్టేలను గురువారం అందజేశారు. డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ పేదింటి వధువుకు పుస్తె మట్టెలు అందజేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామావత్ భాస్కర్, జగన్, రాజు, రమావత్ గోపాల్, మలావత్ నరేష్ ,వికాస్ తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల గ్రామానికి చెందిన శ్రీను భాగ్యలక్ష్మిల కూతురు కవిత వివాహానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో ఎం ఎస్ ఎస్ ఓ సభ్యులు పుస్తె మట్టేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్ముల అజయ్, మ్యాదరి కుమార్, మేదరి అశోక్, మహిపాల్ రెడ్డి, పిట్ల రమేష్, మేదరి కనకరాజు, దుబ్బాక సత్యనారాయణ, ఉదేపు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

నాయకులు మారినంత మాత్రాన కార్యకర్తలు మారరు



నవతెలంగాణ-జగదేవపూర్

నాయకులు మారినంత మాత్రాన కార్యకర్తలు మారారని బీఆర్ఎస్ మండల నాయకులు కుమ్మరి కనకయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపిపి బాలేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి పోవడంతో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన దరిద్రం పోయిందన్నారు. 2004 నుండి ఇప్పటివరకు తెలంగాణ ఉద్యమంలో ఉన్న మాకు పదవులకు అవకాశం ఉన్నప్పటికీ పార్టీ కోసం పని చేస్తూ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేశామన్నారు. అలాంటి సమయంలో పదవులు పక్కనపెట్టి బిసి బిడ్డకు ఎంపీపీ పదవి కావాలని అందరం కలిసి సహకరిస్తే ఆరోజు ఎంపీపీ పదవి బాలేశం గౌడ్ కు దక్కింది అలాంటి వ్యక్తి పార్టీకి మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భూముల వ్యవహారంలో ఇరుక్కున్న కర్ణాకర్ తన స్వలాభం కోసం పార్టీ మారడం సరైంది కాదన్నారు. ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-రాయపోల్

రైతులు వారు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని ఏపీఎం దుర్గాప్రసాద్ అన్నారు. రాయపోల్ మండలం ఎల్కల్, వడ్డేపల్లి, రామారం, గొల్లపల్లి, కొత్తపల్లి, తిమ్మక్ పల్లి గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కోసం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దన్నారు. రైతులు అధైర్యపడవద్దు పండించిన పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసేవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ స్వర్ణలత, సీసీలు రవీందర్, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాధ, భాగ్యలక్ష్మి, పరమేశ్వర్, యాదగిరి, వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, రైతులు,హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మండుటెండల్లో మల్లన్న భక్తులు

- హైవే రోడ్డుపైనే భక్తుల పడిగాపులు
- ఏటా 30 లక్షల మంది దర్శనం
- ఆలయానికి 20 కోట్ల వార్షిక ఆదాయం
- బస్టాండ్ లేక భక్తులు తీవ్ర అవస్థలు

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయనికి వచ్చి వెళ్తున్న భక్తులకు రాజీవ్ రహదారి కమాన్ వద్ద బస్టాండ్ లేకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. హైదరాబాదు, సికింద్రాబాద్ నుంచి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రామగుండం, మంథని, సిరిసిల్ల వేములవాడ, గోదావరిఖని, వైపు నుండి ప్రతి ఏడు లక్షలాదిమంది ఆర్టీసీ బస్సు ప్రయాణాల ద్వారా మల్లన్న దర్శనానికి వచ్చి వెళుతుంటారు. సిద్దిపేట, కరీంనగర్, వైపు నుంచి వచ్చి దిగిన ప్రయాణికులకు ఖాళీ స్థలం ఉండడంతో పెద్దగా ఇబ్బందులు ఉండవు. మల్లన్నను దర్శించుకున్న అనంతరం తిరుగు ప్రయాణంలో భక్తులు తెచ్చుకున్న సామాగ్రితో పాటు చిన్న పిల్లలు, వృద్ధులు మహిళలు హైవే రోడ్డు పైన బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. ఎటువైపు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటున్నారు.

కాలం ఏదైనా కష్టాలు భక్తులకే

అది ఎండాకాలం అయిన వానాకాలం అయిన కష్టాలు మాత్రం భక్తులకే అన్నట్లు ఉన్నాయి ఇక్కడి పరిస్థితులు. సమీపంలో 4 లక్షల లీటర్ల మిషన్ భగీరథ నీళ్ల ట్యాంక్ ఉంది. కానీ భక్తులకు నాలుక తడుపుకోవడానికి తాగునీటి సౌకర్యం లేక నీళ్లు కొనుక్కొని తాగుతున్నారు. మహిళలకు టాయిలెట్ సౌకర్యం లేక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆదాయం ఉన్నా పట్టింపు లేదు

మల్లన్న ఆలయానికి ఏటా 30 లక్షల మంది సందర్శకులు వచ్చి వెళుతుంటారు. ఆలయానికి సుమారు 20 కోట్ల వార్షిక ఆదాయం ఉంటుంది. భక్తులు తిరుగు ప్రయాణంలో ఒక్కోసారి గంటల తరబడి రోడ్డుపైనే వేచి ఉంటున్నారు. బస్టాండ్ నిర్మాణం చేపట్టడంలో ఆలయ వర్గాలు పట్టించుకోకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు.



తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడ్డాం

బొడిగే విజయ, కరీంనగర్ జిల్లా

కొమురవేల్లికి ప్రతి ఏడాది కుటుంబ సభ్యులతో వచ్చి మల్లన్నకు మొక్కులు చెల్లిస్తాం. తిరిగి ఇంటికి వెళ్లేటప్పుడు కమాన్ దగ్గర బస్టాండ్ లేక రోడ్డుపైన ఎండకు పిల్లలతో ఇబ్బందులు పడుతున్నాము. ఇక్కడ త్రాగేందుకు మంచినీళ్లు లేక వాటర్ బాటిల్ కొనుక్కున్నాము, కనీసం టాయిలెట్స్ లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు



ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

మల్లన్న భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో పాలకమండలి, ఆలయ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. భక్తులు వేసే కానుకల ద్వారానే ఆలయానికి కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. సామాన్య భక్తుల కోసం రాజీవ్ రహదారి కమాన్ నుంచి ఆలయం వద్దకు ఉచిత ప్రయాణ సౌకర్యం, బస్టాండ్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలి.



సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్

కాంగ్రెస్ పార్టీలో చేరిన జగదేవపూర్ ఎంపిపి



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల ఎంపిపి బాలేశం గౌడ్, మాజీ సర్పంచ్ కొంపల్లి కర్ణాకర్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డిల ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నరెందర్ రెడ్డి, పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, బంగారు రెడ్డి ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వివాహానికి హాజరై చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం మం డలంలోని ఘణపురం గ్రామనికి చెందిన విజయ సారథి పంతులు కుమారుడు అభిరాం పంతులు వివాహానికి హాజరై నూతన వధూవరులను దుబ్బా క నియోజకవర్గం కాంగ్రెస్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన నేతి శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో గురువారం ఏఎస్ఆర్ గ్రూప్స్, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపాన్ని చల్లార్చడానికి ప్రజలకు అండగా నెలకొల్పిన చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. చలివేంద్రం. ఏర్పాటు చేసిన లయన్ నాగేందర్ వారి మిత్ర బృందం ఏఎన్ఆర్ గ్రూప్, లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. అలాగే ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ నాగేందర్, ఏఎన్ఆర్ గ్రూప్ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- 48 గంటల్లోపు రైతు ఖాతాలో డబ్బులు జమ
- ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపీఎం కృష్ణారెడ్డి



నవతెలంగాణ-మిరు దొడ్డి

గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపిఎం కృష్ణారెడ్డిలు సూచించారు. మండలంలోని లింగుపల్లి, లక్ష్మీనగర్, మల్లుపల్లి గ్రామాలలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి ముందే వ్యవసాయ పొలాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలన్నారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉషారాణి ఏఈఓ రేణుక, సీసీలు వైకుంఠం, అక్బర్, సిద్ధిరాములు, బాలరాజు, భాస్కర్, వివోఏలు మహేష్, కనుకయ్య వెంకట్ లక్ష్మి, శోభ పలువురు పాల్గొన్నారు.

పాత కక్షలతో వ్యక్తిపై కత్తితో దాడి



నవతెలంగాణ-కొండపాక

పాత కక్షలతో ఒకరిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన కొండపాకలో గురువారం చోటు చేసుకుంది. కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక గ్రామానికి చెందిన వడ్డెర రేపాక చందు (26) కాలకృత్యాల కోసం గురువారం వడ్డెర కాలనీ వెనకాల గల చెరువు వద్దకు వెళుతుండగా ఆ సమయంలో అదే గ్రామానికి చెందిన రేపాక నవీన్, రేపాక సంతోష్‌లు ఇద్దరు కలిసి రేపాక చందుపై కత్తులతో దాడి చేసి గాయపరిచారు. వెంటనే విషయం చందు తన తమ్ముడైన నరేందర్‌కు చెప్పగా వెంటనే నరేందర్ అక్కడికి వెళ్లి చూసేసరికి చందు రక్తం మడుగులో పడి ఉన్నాడు. వెంటనే నరేందర్ చందును సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. రేపాక నవీన్, సంతోష్‌లు పాత కక్షలు మనసులో పెట్టుకొని ఈ దాడికి పాల్పడ్డారు. నవీన్ వదినతో రేపాక చందు మాట్లాడినాడనే అనుమానంతో రేపాక చందును చంపడానికి ప్రయత్నించారు. నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి ఎస్సై హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

లోక కళ్యాణార్థం మృత్యుంజయ హెూమం



నవతెలంగాణ-కొండపాక

లోక కళ్యాణార్థం శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహా మృత్యుంజయ హెూమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ హెూమం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, విద్య, శ్రేయస్సు, ఐశ్వర్యంతో పాటు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కార దిశగా చేసే హెూమమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థినిలు హెూమాగ్నికి అష్ట ద్రవ్యాలు సమర్పిస్తూ , అత్యంత పవిత్రమైన మృత్యుంజయ మంత్రాన్ని జపించారు. ప్రతి ఒక్కరి జీవితం శుద్ధికరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడేది ఈ హెూమమన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్ పర్స న్ పూర్ణిమ శంకర్. మాట్లాడుతూ సద్గురు మధుసూదనా సాయి వారి దివ్య ఆశీస్సులతో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందించడంతో పాటు, మన సనాతన ధర్మాలను, ఆధ్యాత్మికతను తెలియచెప్పేందుకే హెూమం ప్రతినెల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎం శంకర్, ఎకాడమిక్ కోఆర్డినేటర్ సునయన, డిప్యూటీ చైర్ పర్సన్‌లు, కళాశాల కార్యాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖాజీపూర్ ముదిరాజులకు చెరువులో సభ్యత్వాలు ఇవ్వాలి

- హై కోర్టులో వాదనలు వినిపించిన అడ్వకేట్ డిఎల్ పాండు ముదిరాజ్



నవతెలంగాణ-మిరు దొడ్డి

సిద్దిపేట జిల్లా భూంపల్లి మండలం ఖాజీపూర గ్రామానికి చెందిన ముదిరాజ్‌లపై ఇటీవల సభ్యత్వాల విషయంలో రాజకీయ నాయకుల ఒత్తిడి వలన ముదిరాజ్ లను గ్రామ బహిష్కరణ (సహాయ నిరాకరణ) చేసిన విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సంఘటనపై మంగళ వారం హై కోర్ట్ లో వాదనలను ముదిరాజ్‌ల పక్షాన హై కోర్ట్ అడ్వకేట్ డిఎల్ పాండు ముదిరాజ్ వాదనలు వినిపించారని ఖాజీపూర్ ముదిరాజ్ సభ్యులు గురువారం మీడియాతో తెలిపారు. ఈ వాదనలో ప్రభుత్వ జీఓ.74 ప్రకారం స్కిల్ టెస్ట్ నిర్వహించడం, జీఓ 6 ప్రకారం చెరువు విస్తీర్ణం, జీఓ ప్రకారం ఫిషింగ్ రైట్స్, 268 జీఓ ప్రకారం ఫిషింగ్ రైట్స్ ముదిరాజ్ అనే అని వాదనలు వినిపించి భజి పూర్ గ్రామంలోని ముదిరాజ్ లకు సభ్యత్వాలు ఇచ్చే విధంగా పాండు ప్రభుత్వ న్యాయవాది ముందు వాదనలు వినిపించినారు. వాదనలకు సంతృప్తి చెందిన జడ్జ్ ముదిరాజ్ లకు అనుకూలంగా తీర్పు వెలువరించారని మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ఈ విషయంపై ఖాజీపూర్ గ్రామ ముదిరాజ్ ల పక్షాన ముదిరాజ్‌లకు మద్దతుగా హైకోర్ట్‌లో మెపా నాయకులు పాలొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గ్రామ ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు పెండెల గణేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పిట్ల భూపతి ముదిరాజ్‌లతో పాటు మెపా నాయకులు వెంద్యాల కృష్ణ, న్యాయవాది శివ, ఈర్ల చెరాలు, అన్నెబోయిన రవీందర్, రమేష్‌లతో పాటు ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

పాలమాకుల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గురువారం గీత మందిర్ దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ చలివేంద్రాన్ని గీతా మందిర్ దాతృత్వ సంస్థ వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో బాట సారుల ప్రయాణికుల దాహం తీర్చేందుకే చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. వేసవికాలంలో త్రాగునీటి కోసం ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుకే చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, రామానుజన్, తోకల మల్లయ్య వేణు చక్రవర్తి, వెంకటేష్, పంగ రవి, పరమేశ్వర్, కృష్ణమూర్తి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడి సర్కిల్ కొచింగ్ విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచాలి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



నవతెలంగాణ-గజ్వేల్: తెలంగాణ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు మెస్ చార్జీలను రూ.75ల నుంచి రూ.150లకు పెంచాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మెస్ చార్జిల ను పెంచాలని డాక్టర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లోని ముఖ్యమంత్రి, డిప్యూటీ సియం,సంక్షేమ శాఖల సలహదారు, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కార్యాలయంలో గురువారం వినతి పత్రాలు సమర్పించినట్లు శంకర్ తెలిపారు. అనంతరం గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ పొందుతున్న విద్యార్థులకు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం భోజనం అందించుట కొరకు రూ.75లు మాత్రమే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ.150 రూ..లకుపెంచాలని కొరారు. అదేవిధంగా ప్రభుత్వం సన్నబియ్యం అందజేయాలని డిమాండ్ చెశారు.

పండించిన ధాన్యానికి మద్దతు ధర



నవతెలంగాణ-దుబ్బాక

రైతులు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక మద్దతు ధరను అందిస్తుందని, రైతులు దళారులకు కాకుండా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి ఈ మద్దతు ధరను పొందాలని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ సూచించారు. ఏ- గ్రేడ్ రకానికి రూ.2203, కామన్ గ్రేడ్ -రకానికి రూ.2183లను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులో- 1, చెల్లాపూర్ వార్డులో- 2, ధర్మాజీపేట వార్డులో- 2 మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5 కొనుగోలు కేంద్రాలను మెప్మా సీవో రేణుకతో కలిసి కమిషనర్ రమేష్ కుమార్ ప్రారంభించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట మెప్మా రిసోర్స్ పర్సన్స్‌రైతులు పాల్గొన్నారు.

మీ ఔదార్యం... స్ఫూర్తిదాయకం

- స్నేహితుల కుటుంబాలకు అండగా నిలిచిన తోటి మిత్రులు



నవతెలంగాణ-మిరు దొడ్డి

మిరుదొడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంకు చెందిన పదవ తరగతి విద్యార్థులు గురువారం తమ ఔదార్యాన్ని చాటి చెప్పారు. తమతో చదువుకున్న స్నేహితులు నలుగురు వివిధ కారణాలతో మృతి చెందారు. తోటి స్నేహితుల కుటుంబాలకు అండగా నిలవాలనుకున్నారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా రూ. 20 వేలను సేకరించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5వేలు చొప్పున నాలుగు బాధిత కుటుంబాలకు అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటి మిత్రులు స్వామి కనకరాజు రమేష్, పరశురాములు, మధు, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీ రంగనాయక స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం గిరాయిపల్లి గ్రామంలో అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన లక్ష్మీ రంగనాయక స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలు ధ్వజస్తంభ ఏర్పాటు మహెూత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్వయంభుగా వెలసిన రంగనాయక స్వామి దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన పోతుగంటి వంశీయులు ముందుకు వచ్చి చేపట్టారు. ఆలయ నిర్మాణంతో పాటు ధ్వజస్తంభం ఏర్పాటు ఆలయం ఎదుట గరత్మంతుడు, హనుమాన్ స్వామి వారి విగ్రహాల ప్రతిష్ఠ పేద మంత్రోచ్చాల మధ్య నిర్వహించారు. వేద పండితులు అజయ్ ఆచార్య ఆధ్వర్యంలో వేద పండితుల వేద మంత్రాల మధ్య గణపతి పూజ మొదలుకొని, వాస్తు పూజ, యాగ శాల ప్రవేశము, అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ కేశపురం సంజీవరెడ్డి దాతల సహకారంతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ -నంగునూరు

బీఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి కోరారు. గురువారం మండలంలోని పాలమాకుల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఏప్రిల్ 7వ తేదీన సిద్దిపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న విద్యార్థి యువత ఆత్మీయ సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని విడిచి వెళుతున్న కొందరు స్వార్థపరులను వలన ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. ప్రజల సంక్షేమం కోరుకునే ఏకైక ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. చెప్పారు.

వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

వివాహ వేడుకలకు హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం గౌరారం అట్లంటా కన్వెన్షన్ హాల్‌లో మండల కేంద్రానికి చెందిన బండారు తిరుపతి సోదరుడు వివాహానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ ల్ రెడ్డి, నాయకులు నిరంజన్ రెడ్డి, బాల్ రాజ్, ప్రవీణ్ రెడ్డి, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

రాములోరి తలంబ్రాల దీక్షకు లక్ష మంది



నవతెలంగాణ-దుబ్బాక

భద్రాచల సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో వినియోగించేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో 150 కిలోల గోటి తలంబ్రాలను సిద్ధం చేస్తున్నామని, ఈ దైవ కార్యములో లక్ష మందిని భాగస్వాములను చేస్తున్నట్లు శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు చెప్పారు. గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు శివాలయంలో ఋషి విద్యాలయ కరస్పాండెంట్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కారంపూరి రవి సహకారంతో పలువురి భక్తులచే గోటి తలంబ్రాలు తయారు చేయడం జరిగిందన్నారు. లక్ష మంది స్వహస్తాలతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలను భద్రాచల రాములోరి కళ్యాణానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మాజీపేట వార్డు మహిళలు,పలువురు పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం



నవతెలంగాణ-దుబ్బాక

ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులు జన్మించిన పవిత్ర మాసమని జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్, కాన్షీరామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్ పీ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు చందు కోరారు. వీరి పోరాట త్యాగ ఫలితమే నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అనుభవిస్తున్న హక్కులని స్పష్టం చేశారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో డీఎస్ పీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, దుబ్బాక, అక్బర్‌పేట భూంపల్లి మండలాధ్యక్షులు అనిల్, కనక మల్లేశం, కనకరాజు, దినేష్, రాకేష్ ఉన్నారు.

తుక్కుగూడ జనగర్జన సభకు కదం తొక్కుదాం



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6న తుక్కుగూడలో జరగనున్న 'తెలంగాణ జన జాతర' సభకు ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త,అభిమానులు చీమలదండు వలే కదం తొక్కాలని కాంగ్రెస్ దుబ్బాక మండలాధ్యక్షుడు కొంగర రవి కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహించ తలపెట్టిన ఈ సభకు కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారని వెల్లడించారు. దుబ్బాక మున్సిపల్, మండల పరిధిలోని ప్రతి వార్డు, గ్రామం నుంచి కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ ముదిరాజ్,మట్ట కిషన్ రెడ్డి ఉన్నారు.

నేడు శివానుభవ మంటపంలో ఉగాది కవి సమ్మేళనం

నవ తెలంగాణ-సిద్దిపేట: నేడు శివానుభవ మంటపంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు వెన్నెల సాహితీ సంగమం ప్రధాన కార్యదర్శి పర్కపెల్లి యాదగిరి తెలిపారు. ఉదయం 11 గం టల నుంచి సాయంత్రం 5 గంటల వంకు కవి సమ్మేళనం ఉంటుందన్నారు. ప్ర ముఖ కవి జూకంటి జగన్నాథం ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. పాల్గొన్న కవులకు శ్రీ వేముగంటి నర్సింహాచార్యుల ఉగాది పురస్కారాలు అందజేయబడునని తెలిపారు. కవులు, రచయితలు, సాహిత్యాభిలాషులు అధిక సం ఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 05 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్

రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ,ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలని డీఆర్డీవో పిడి జయదేవ్ ఆర్య అన్నారు.గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన డిపిఎం వాసుదేవ్ ఐకెపి ఎపిఎం కిరణ్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వరి మద్దతు ధర ఏ గ్రేడ్ 2203, సాధారణ గ్రేడ్ 2183 కల్పిస్తుందన్నారు.ఈ సీజన్ నుండి ఓటిపితో పాటు నూతనంగా ఐరిష్ విధానంలో రైతుల వివరాలను తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిసిలు కవిత,రమేష్, ఏఈఓలు విష్ణు వర్ధన్,రజీని కాంత్,పంచాయితి కార్యదర్శి నీలిమా,వివోఏ దివ్యవివోఓబి నాగమణి ,శంకరమ్మ ,మహిళ సంఘాల సభ్యులు,హమాలీలు, తదితరులున్నారు.

అమ్మ దయ దీవెన అందరిపై ఉండాలి

శ్రీ పెద్దమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణం లోని హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ దేవాలయం లో జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు హరీశ్ రావుని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే ఆలయ నిర్మాణం కొరకు స్థలాన్ని కేటాయించి, రూ.32లక్షలు దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని అన్నారు. అమ్మ దయ దీవెనతో అందరం సుఖసంతోషాలతో ఉండాలని, సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ని వేడుకున్నారు.

ప్రలోభాల కట్టడికి..'సీ-విజిల్'తో చెక్ !

- గత అసెంబ్లీ ఎన్నికల్లో యాప్ పనితీరు భేష్
- యాప్ తో ఫోటో, ఆడియో, వీడియో ఆధారంగా ఫిర్యాదు
- 15 నిమిషాల్లో ఘటనా స్థలానికి..100 నిమిషాల్లో చర్యలు

నవతెలంగాణ-బెజ్జంకి

లోకసభ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంటారు.వారికి తాయిలాలు పంచి ప్రలోభాలకు గురిచేయడంతో పాటు భయభ్రాంతులకు లేదా బలవంతంగా ప్రభావితం చేసే అవకాశముంటుంది.సదరు అభ్యర్థుల చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవడంతో పాటు ఓటర్లు ఫిర్యాదు చేసేందుకుగాను ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది.ఈ యాప్ ఎన్నికల ప్రవర్తన నియమావళికి వ్యతిరేకంగా ఓటర్లకు డబ్బు పంపకాలు,ఇతరత్రా వంటి వాటిపై ఫిర్యాదు చేయవచ్చు.ఫోటోలు,ఆడియో,వీడియోల ఆధారంగా వాటి పై ఫిర్యాదు చేసేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ యాప్ మంచి ఫలితాలు ఇచ్చిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

15 నిమిషాల్లో ఘటనా స్థలానికి..

త్వరలో లోకసభకు జరగనున్న ఎన్నికలు పారదర్శకంగా జరిగేందుకు,మద్యం,డబ్బు పంపిణీపై నిఘా పెట్టేందుకుగాను ఎన్నికల కమిషన్ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనుంది.రాష్ట్రంలో 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఈసీ మొదటిసారి ఈ యాప్ ను ఉపయోగించింది. అప్పట్లో ఈ యాప్ కు ప్రజల్లో మంచి స్పందన వచ్చింది.మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీ-విజిల్ యాప్ వినియోగించగా పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందగా చర్యలు తీసుకున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఇదిలావుంటే ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న వారెవరైనా ప్లే స్టోర్ నుంచి సీ-విజిల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చు.ఆ తర్వాత ఫోన్ నంబర్ నమోదు చేస్తే ఓటీపీ వస్తుంది. పేరు,జిల్లా,పిన్ కోడ్ వంటి వివరాలు నమోదు చేయమంటుంది .అనంతరం ఫొటో, ఆడియో,వీడియో మూడు రకాల ఆప్షన్లు కనిపిస్తాయి. లైవ్ లొకేషన్ ఆన్ చేసి అక్కడి పరిస్థితుల ఆధారంగా ఆప్షన్ ఎంపిక చేసుకుని ప్రోసీడ్ కొడితే నేరుగా సంబంధిత అధికారులకు విషయం చేరిపోతుంది.ఇంగ్లీష్,తెలుగు భాషలో సమస్యను పంపించవచ్చు.నమోదు చేసిన 5 నిమిషాల్లో సమాచారాన్ని ఫీల్డ్ యూనిట్ కు పంపిస్తారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు,స్టాటిస్టిక్ సర్వైలెన్స్, రిజర్వ్ బృందాల సభ్యులు 16 నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకుంటారు. 30 నిమిషాల్లో వివరాలు సేకరించి రిటర్నింగ్ అధికారికి నివేదిస్తారు.50 నిమిషాల్లో బాధ్యులపై చర్యలకు ఉపక్రమిస్తారు. ఇలా ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటారు.సీ-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచుతారు.సీ-విజిల్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన వారి పేర్లు,ఫోన్ నెంబర్లను ఈసీ రహస్యంగా ఉంచుతుంది.అంతేగాక బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారనే అంశాన్ని కూడా ఫిర్యాదుదారులకు చేరవేస్తారు.కాబట్టి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కండ్ల ముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి. సీ-విజిల్ యాప్ ను ఎక్కువ మంది వినియోగించేలా,ప్రలోభాలపై ఫిర్యాదు చేసేలా విస్తృత అవగాహన కల్పిస్తున్నామని అధికారులు వివరిస్తున్నారు.



ప్రలోభాలకు అధికారుల వత్తాసు..



మానాల రవి,కాంగ్రెస్ నాయకులు,బెజ్జంకి.

గత శాసనసభ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గంలో విధులు నిర్వర్తించిన ఎన్నికల అధికారులు ప్రలోభాలకు వత్తాసు పలికారు.సీ విజిల్ యాప్ ద్వార ఫిర్యాదు చేసిన వారి వివరాల్లో గోప్యత పాటించకుండా అధికారులు బహిర్గతం చేశారు. ఎన్నికల సంఘం పటిష్టంగా అమలు చేస్తున్న సీ విజిల్ యాప్ నియమావళి నియోజకవర్గంలో ఉల్లంఘనకు గురవుతోంది.అధికారులు ఎన్నికల సమయంలో చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

అభియోగాలకు తావులేకుండా చర్యలు..



శ్రీనివాస్,సిద్దిపేట రూరల్ సీఐ.

సీ విజిల్ యాప్ ద్వారా నమోదైన ఫిర్యాదులపై ఎలాంటి అభియోగాలకు తావులేకుండా ఎన్నికల అధికారులు సత్వర చర్యలు చేపడతారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రాముఖ్యమైనవి.ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు గురవ్వకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.ప్రలోభాలకు గురిచేసే వారిపై ఎన్నికల అధికారులకు స్వేచ్ఛగా పిర్యాదు చేయాలి.

నవ వధువుకు పుస్తే మట్టెలు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన బొమ్మ లక్ష్మీ - కృష్ణ కూతురు స్వప్న వివాహనికి గురువారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ పుస్తే మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా బంధువులు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెక్కలి రాములు,బొమ్మ లక్ష్మయ్య కొమరయ్య, కనకయ్య, వెంకట్, తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



నవతెలంగాణ - జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ భూములను, భవనాలను, అన్యాక్రాంతం కాకుండా కబ్జ కోరుల నుండి కాపాడాలని జగదేవపూర్ గ్రామ ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ అధ్వర్యంలో గురువారం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వభూములు, భవనాలు కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రభుత్వ ఆస్తి అంటే ప్రజల ఆస్తి అన్న మాట మర్చిపోవద్దు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త వెంకట్ నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి, బింగి మల్లేశం, కన్వీనర్ సయ్యద్ మునీర్, సభ్యులు జహంగీర్, కలీమ్, కొత్త భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జీడి పల్లి చిన్న వెంకట్ రెడ్డి, బాల్ నర్సయ్య లు పాల్గొన్నారు.

వేసవిలో అవసరానికి సరిపడే విద్యుత్ సరఫరా

విద్యుత్ శాఖ ఎస్ ఈ మోహన్ రెడ్డి



నవ తెలంగాణ - సిద్దిపేట

వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలకు సరిపడే విద్యుత్ సరఫరా ఉందని, అందుకోసం అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్ ఈ మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ఎక్కడైనా అంతరాయం జరిగితే వెంటనే స్పందించడానికి జిల్లా వ్యాప్తంగా సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, చేర్యాల, హుస్నాబాద్ మున్సిపాలిటీలలో రాత్రి వేళల్లో స్పెషల్ డ్యూటీలు నిర్వహించడానికి సిబ్బందిని కూడా కేటాయించినట్లు తెలిపారు. పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా సరిపడ విద్యుత్ ఉన్నదని, అంతరాయం జరిగితే మండల విద్యుత్ కార్యాలయాలలో, డివిజన్ కార్యాలయాలలో, కంట్రోల్ రూమ్ నెంబర్స్ సిద్దిపేట్ డివిజన్ 8333924847, గజ్వెల్ డివిజన్ 9490492078, హుస్నాబాద్ డివిజన్ 7901679075, సిద్దిపేట జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 7382943931కు తెలియజేయాలని సూచించారు.

వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం



నవతెలంగాణ- గజ్వేల్

రాబోయే ఎంపీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానంపై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిల్ సభ్యులు కళ్యాణ్ కార్ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేస్తారని ఆయన అన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడిపిన గొప్ప నాయకుడు కెసిఆర్ తోనే సాధ్యమైంది అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం సహకారం అందించకున్నా అభివృద్ధి జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ ను అభివృద్ధి చెయ్యలేదన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ తో పాటు గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి పనులకు వెంకటరామ్ రెడ్డి కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. మున్సిపల్ పరిధిలో భారీ మెజార్టీ తీసుకొస్తామని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నాయకత్వంలో ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలకు అడ్రస్ లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటమి తప్పదన్నారు.

ప్రలోభాలకు గురి చేస్తే సీ-విజిల్ ఈ యాప్ లో ఫిర్యాదు చేయాలి



హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన సీ-విజిల్ ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ ఎస్ ఐ తోట మహేష్ అన్నారు. గురువారం మండలంలోని పోతరం ఎస్ గ్రామంలో పోలీస్ కళాబృందం చే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నూతనంగా సీ-విజిల్ యాప్ ప్రవేశ పెట్టిందన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కానీ, అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు కానీ ఓటు వెయ్యమని ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా, డబ్బులు ఆశ చూపి ప్రలోభ పెట్టినా, మద్యం డబ్బులు ఓటర్లకు సరఫరా చేసినా, నేరపూరిత చర్యలకు పాల్పడినా ఫిర్యాదు చేయాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉన్నా లేదా విక్రయించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా బ్యాంకు వివరాలు ఏటీఎం కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో కూడా చెప్పవద్దన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



మిరుదొడ్డి ఎస్సై పరశురాములు

నవ తెలంగాణ-మిరుదొడ్డి

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మిరుదొడ్డి ఎస్సై పరశురాములు సూచించారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెల్‌ఫోన్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ ను అలవర్చుకోవాలన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీని చెప్పాలని కోరితే చెప్పకూడదని తెలిపారు. సెల్ ఫోన్ ను మంచికి వినియోగించాలి తప్ప చెడుకు ఉపయోగించవద్దని స్పష్టం చేశారు. మహిళలకు రక్షణగా షీ టీంలు పనిచేయడం జరుగుతుందని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు వెంకట రామలింగం, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మర్మముల కుంటను పరిశీలించిన ఇరిగేషన్ డిఈ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మ ముల గ్రామంలోని హైదర్ అలీ కుంటాను చేర్యాల ఇరిగేషన్ డిఈ శ్యామ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 75 సర్వేనెంబర్‌లో గల 9 ఎకరాల 32 గంటల కుంట శిఖం ఉందని కుంటలో నుండి కొంతమంది అక్రమంగా రోడ్డు వేసి చెరువుకుంటను కబ్జాకు గురిచేసినట్లు అదే గ్రామానికి చెందిన నిశ్కాంతరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు, కుంటలో పోసిన బాటను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారుల వద్ద రికార్డులను తీసుకొని కుంట శిఖం ఎంత ఉందో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

ఉద్యమకారుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-రాయపోల్

తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉప కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఉద్యమకారుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం ఇప్ప కరుణాకర్ ఉద్యమకారుడు నిరుపేద కుటుంబంలో ఉండి కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం తన వంతు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు చెప్పులు లేకుండా గ్రామ గ్రామంలో తిరుగు ఉద్యమంలో పాల్గొన్న గొప్ప ఉద్యమకారుడు. ఇలాంటి ఉద్యమకారుడు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కరుణాకర్ మృతి చెందిన విషయం తెలుసుకోని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి ,రంగారెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఇసాక్, ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు బాసం నరసింహారెడ్డి, తుప్పత్తి ప్రవీణ్, తలారి ,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

ఐటీ శాఖ మంత్రిని కలిసిన గజ్వేల్ నేతలు



నవతెలంగాణ- గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ను గురువారం గజ్వేల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్వేల్ మహేష్ కలిశారు. నామినేటెడ్ పదవులు తగిన కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవ తెలంగాణ -గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం బిజెపి తలపెట్టిన రైతు దీక్షను సిద్దిపేటలో విజయవంతం చేయాలని గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు అశోక్ గౌడ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు తక్షణం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ బండారి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి వాంజరి రాజు మండల ఉపాధ్యక్షులు కుమార్ గౌడ్ భీమ్ కుమార్ అరవింద్ కిషోర్ మోర్చా అధ్యక్షులు పంచ బాలయ్య యుల మోర్చ అధ్యక్షులు సాయికిరణ్ మండల నాయకులు ప్రవీణ్ వెంకటస్వామి షణ్ముఖ లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన వంశీధర్ రావు



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంతోపాటు, వివిధ మండలాలలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు గురువారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కె వి ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ - జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామంలో వ్యాపా యాదగిరి మంజుల కుమార్తె శ్యామల వివాహానికి మరియు దొడ్ల శ్రీనివాస్ భాగ్యమ్మ కుమార్తె శ్రావణి వివాహానికి ఆర్ బి పి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావి కంటి చంద్రశేఖర్ పుస్తె మట్టెలు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆడేపు బిక్షపతి , కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ మల్లం జానకిరాములు, తాజా మాజీ ఉపసర్పంచ్ స్వామి, గ్రామ యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు గా బోయిని సదన్ మహారాజ్



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్ : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ సమక్షంలో గురువారం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గా బోయిని సదన్ మహారాజ్ ను నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 93% బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ, అగ్రకుల పేదలకు రాజ్యాన్ని అందించడం కోసం ఏర్పాటు చేయబడ్డ ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అన్నారు.

తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి





నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల ఆరున జరిగే తుక్కుగూడ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 6న తుక్కుగూడలో నిర్వహించనున్న జన జాతర సభకు సిద్దిపేట నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు రావాలని కోరారు. జన జాతర సభలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రజల ముందు మేనిఫెస్టోను ప్రకటిస్తారని అన్నారు. జన జాతర సభకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో పాటు రాహుల్ గాంధీ, అగ్ర నాయకులు వస్తారని అన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తో పాటు, ఇతర నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుంట్ల కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం ఖాయమని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రంలోనే కాకుండా సిద్దిపేటలో కూడా కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిచిందని, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి భారీ సంఖ్యలో చేరికలు త్వరలోనే ఉంటాయని అన్నారు. పార్టీకి కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముగ్గురు కౌన్సిలర్లు పార్టీలో చేరితే వారు అవినీతికి పాల్పడ్డారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, గంప మహేందర్, నాయిని నరసింహారెడ్డి, సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి, రియాజుద్దీన్, మజార్ మాలిక్, గోపికృష్ణ, మధు, బర్మా రామచంద్రం, బిక్షపతి, రాములు, షాబుద్దీన్, ఖలీముద్దీన్, వహాబ్, గయాసుద్దీన్, అజ్మత్, నరసవ్వ, రజిత, సలీం ,సాయి, ప్రతాప్, ఇమ్రాన్ అలీ, కనకయ్య గౌడ్, వహీద్ ఖాన్, సికిందర్ భాష, బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

రేపు తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న జనజాతర సభలో పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు హాజరై జాతీయ మెనిఫెస్టోను విడుదల చేయనున్నందున మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ నుంచే ప్రచారం ప్రారంభించాలని కాంగ్రెస్ భావిస్తుందన్నారు. సుమారు పది లక్షల మంది హాజరవుతారని పార్టీ అంచనా వేస్తుందన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, వరికోలు ఎంపీటీసీ బోయిని నిర్మల జయరాజ్, బండారి శ్రీశైలం, బందెల బాలకిషన్, బండారి రవీందర్, చుంచు మల్లయ్య, మామిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న వారు మాత్రమే వైద్యం చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్



నవ తెలంగాణ - సిద్దిపేట

వైద్యం చేసే డాక్టర్లు తప్పనిసరిగా అర్హత కలిగి ఉండాలని, రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు వైద్యం సేవలు అందించే అందే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కన్న ఊరు రుణం తీర్చడం కోసం సిద్దిపేట ఇన్చార్జి జిల్లా వైద్య శాఖ అధికారిగా బాధ్యతలను తీసుకున్నట్లు తెలిపారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పిహెచ్ సి, యుపిఎస్, బస్తీ దవాఖానా, పల్లె దవాఖానాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యులందరూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తప్పనిసరిగా పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సహాయం అందించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రుల్లో గైనకాలజిస్టులు చేస్తున్న ఆపరేషన్ లపై ప్రతినెల ఆడిటింగ్ చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే తప్ప సిజేరియన్ చేయవద్దని అన్నారు. స్కానింగ్ సెంటర్ల వద్ద తప్పనిసరిగా ధరల పట్టికలు ఉండాలన్నారు. ప్రజలు వేసవికాలం దృష్ట్యా ఎండలకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి





నవతెలంగాణ-బెజ్జంకి

గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవలని ఎంపీడీఓ లక్షప్ప తెలిపారు.గురువారం మండల పరిధిలోని చీలాపూర్,దాచారం,బెజ్జంకి క్రాసింగ్,లక్ష్మీపూర్,గుగ్గిళ్ల గ్రామాల్లో ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీఓ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఓ నర్సయ్య,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు ఐకేపీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన

అయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో అధికారుల సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ నాయకుడు కనగండ్ల తిరుపతి ఆరోపించారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడిన వారిపై అధికారులు తగు చర్యలు చేపట్టాలని తిరుపతి విజ్ఞప్తి చేశారు.

నవ తెలంగాణ - మిరు దొడ్డి

రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపిఎం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి అక్బర్ పేట భూంపల్లి మండలంలోని లింగుపల్లి ,లక్ష్మీ నగర్, వీర రెడ్డి పల్లి, రుద్రారం, ఖాజీపూర్, మల్లు పల్లి, తో పాటు పలు గ్రామాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన ధర 2203 ఏ గ్రేడ్ వర్తిస్తుందని అన్నారు. రైతులు దళారులు మధ్యవర్తుల ను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. రైతు కొనుగోలు చేసిన ధాన్యం 48 గంటల్లో రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమ అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి లు వైకుంఠం, అక్బర్, సిద్ధిరాములు, బాలరాజు , భాస్కర్, వివో ఏలు లింగుపల్లి మహేష్, కనకయ్య, వెంకటలక్ష్మి, లక్ష్మి ,శోభ , నసీరుద్దీన్, నాగరాణి గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

నవ తెలంగాణ - దౌల్తాబాద్

రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కిషన్, ఏఈఓ సంతోష్ అన్నారు. గురువారం మండలంలోని గోవిందాపూర్, కోనాయిపల్లి ,ఉప్పరపల్లి, గువ్వలేగి, సూరంపల్లి, గొడుగుపల్లి, లింగరాజుపల్లి, తిరుమలాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన ధర 2203 ఏ గ్రేడ్ వర్తిస్తుందని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. రైతు కొనుగోలు చేసిన ధాన్యం 48 గంటల్లో రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమ అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారులు సంతోష్ కుమార్, అంబటి రాజా గౌడ్ ఐకెపి సీఏ లు రాజేశ్వరరావు, సునీత, బాలరాజు, వైకుంఠం తదితరు పాల్గొన్నారు.

